నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం 5, ఏప్రిల్, 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# వద్దిరాజు ప్రమాణస్వీకారం




2లో

## మా వంతు సహకారం అందిస్తాం : కలెక్టర్ గౌతమ్



**ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారుల సమన్వయ కమిటీ సమావేశం**

**నగదు, మద్యం, తాయిలాలు అక్రమ రవాణా కట్టడిపై చర్చ**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్రం తిరువూరులో రెండు రాష్ట్రాల ఉన్నతాధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీ రావు, విజయవాడ సీపీ క్రాంతి రాణా టాటా, తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లా కలెక్టర్ పీవీ గౌతమ్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు పలువురు ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 2లో

## పట్టపగలే దర్జాగా ఇసుక రవాణా

**మండలంలో జోరుగా సాగుతున్న ఇసుక**



2లో

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గంధసిరి, పెద్దమండ మున్నేరు గ్రామాల నుండి ఇసుక మాఫియా రెచ్చిపోయి పట్టపగలే యథేచ్ఛగా జోరుగా తరలిస్తోంది. ఆపేదవరు అన్నట్లుగా అక్రమ తోలకాలు జరుపుతున్నారు. పట్టపగలే రాత్రింబవళ్లు అక్రమంగా ఇసుక మాఫియా రెచ్చిపోతున్నది. రాత్రి 9 ఉదయం 6 గంటలు దాటగానే లెక్కకు మించిన ట్రాక్టర్లు మున్నేరులోకి దిగుతున్నాయి.

## రవాణా శాఖ కార్యాలయాన్ని సందర్శించిన డి.టి.ఓ

- ఎం.వి.ఐ యోగీశ్వర్ జాదవ్ ను అభినందించిన డి.టి.ఓ
- దరఖాస్తు దారులను మాత్రమే లోనికి అనుమతించండి
- ఏజెంట్ వ్యవస్థను నిర్మూలించండి
- టి-యప్ పోలియో పై వాహనదారులకు అవగాహన కల్పించండి



2లో

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:** సత్తుపల్లి ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయాన్ని జిల్లా రవాణా శాఖ అధికారిణి అఫ్రిన్ సిద్ధికీ సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో రవాణ శాఖ కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం

## త్రాగు నీటి సరఫరా కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**సమీక్షా సమావేశం లో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** జిల్లాలో త్రాగునీటి సరఫరాకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో త్రాగునీటి సరఫరాపై ఇర్రిగేషన్,ఆర్. డబ్ల్యు ఎస్, విద్యుత్, ఎంపిడిఓ లు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.



2లో

## ఖమ్మం ఖిల్లాపై జండా ఎగురవేస్తాం

**బి.జే.పి ఎం.పి అభ్యర్ధి తాండ్ర వినోద్ రావు**



2లో

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం ఖిల్లాపై బి.జే.పి జండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు హిందుత్వ వాది, బి.జే.పి ఎంపి అభ్యర్ధి తాండ్ర వినోద్ రావు.

## మోడిఫైడ్ సైలెన్సర్లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్



2లో

# రవాణా శాఖ కార్యాలయాన్ని సందర్శించిన డి.టి.ఓ

మొదటి పేజీ తరువాయి

జరిగిందని, మరల ప్రభుత్వానికి అర్జీ పెట్టుకోవడంతో సత్తుపల్లి,కల్లూరు ప్రాంతాలలోని కొన్ని ప్రదేశాలలో స్థలం సేకరణ కోసం రెవిన్యూ సహాయంతో పరిశీలన జరుగుతుందన్నారు.ముత్తగూడెం చెక్ పోస్ట్ లో అధికారుల కొరత ఉందని వివరణ అడగ్గా , తమ దృష్టిలో అధికారిని నియమించాలని ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ కి నివేదిక అందజేశామన్నారు. గతంలో సత్తుపల్లి కార్యాలయం పరిదిలో కొందరి ఏజంట్లపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయమని ఏ.సి.బి,రోడ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ ప్రిన్స్ పల్ సెక్రెటరీ నుండి ఉత్తర్వులు వచ్చిన ఎందుకు చర్యలు తీసుకోలేదని వివరణ కోరగా తక్షణమే ఈ విషయంపై పోలీసులను సంప్రదించి నివేదిక అందించాలని ఎం.వి.ఐకి తెలిపారు.నివేదిక ఆదారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ధరఖాస్తు దారులు దళారులను ఆశ్రయించవద్దని, నేరుగా స్లాట్ బుక్ చేసుకుని రావాలని ఇందుకోసం హెల్ప్ డెస్క్ త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.నాన్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు స్లాట్ బుకింగ్ నేరుగా మొబైల్ ద్వారా చేయవచ్చున్నారు. టీ పోలియో యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని కార్యాలయానికి రాకుండానే వాహనదారులు తమ పనులు చక్కబెట్టుకోవాలని సూచించారు. ప్రస్థుతం ప్రాంతీయ కార్యాలయంలో దళారీ వ్యవస్థను నిర్మూలించటానికి ప్రణాళికలు రూపొందిస్తున్న అధికారి యోగీశ్వర్ జాదవ్ ను జిల్లా రవాణా శాఖ ఆదికారిణి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఐ కార్యాలయ సిబ్బంది కానిస్టెబుల్ రమేష్,హోంగార్డులు కృష్ణారావు,ప్రసాద్, కార్యాలయ సిబ్బంది రాజు,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సరఫరా కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు రోజువారి గ్రామాల సందర్శన చేయాలన్నారు. స్థానిక ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులతో త్రాగునీటి సమస్యలపై చర్చించి, ఎక్కడైనా సమస్యలు ఉన్నచో, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి సరఫరాలో లీకేజీలు గుర్తిస్తే, వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చి, వెంటనే నియంత్రించాలన్నారు. ఆర్డబ్ల్యుఎస్ ఏఇ లు మండల స్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట వ్యవసాయ బావులు, స్థానిక నీటి వనరులు అద్దెకు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలకు చెందిన 600 వాటర్ ట్యా0కర్లు అందుబాటులో ఉన్నట్లు, నీటి సరఫరా కు వీటిని అవసరమున్నచోట వినియోగించాలన్నారు. ఓహెచ్ఎస్ఆర్ లు శుభ్రపరచి, క్లోరినేషన్ చేయాలని, త్రాగునీరు సరఫరాపై నే కాక, శుద్ధమైన, సురక్షితమైన నీటి సరఫరాపై దృష్టి పెట్టాలన్నారు. గ్రిడ్ లో కావాల్సిన సామాగ్రి స్టాక్ పెట్టుకోవాలని, సామాగ్రి లేక నీటి సరఫరాపై అడ్డంకులు కలగకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతమున్న బోర్లు ఫ్లషింగ్ చేసుకోవడం, పనిచేయని వాటి మరమ్మతులు చేయడం వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎక్కడ త్రాగునీటి సరఫరాపై ఫిర్యాదు అందిన అధికారులు వెంటనే స్పందించి,




పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. సమీక్ష లో మండలం వారిగా త్రాగునీటి వనరులు, సరఫరా, సమస్యలు, పరిష్కారం పై కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మోడిఫైడ్ సైలెన్సర్లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్

### వింత శబ్దకాలుష్యం కలిగించే 79 సైలెన్సర్లు తొలగింపు

### ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ద్విచక్ర వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన వారిపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కొందరు యువత ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి.. అధిక శబ్దం వచ్చే వాటిని అమర్చుతున్నారని, దీని వల్ల విపరీతమైన ధ్వని కాలుష్యం ఏర్పడడంతో పాటు.. ప్రజలు భయభ్రంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలు ఫిర్యాదు వస్తున్నాయని అన్నారు. మరి కొందరు వాహనాల హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు సిద్ధమైందని అన్నారు. మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1,000 జరిమానా విధిస్తున్నామని, ఇకపై ధ్వని కాలుష్యాన్ని కల్గించే వాహనాన్ని సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ముందుగా సంబంధిత వాహనానికి ఉన్న మోడిఫైడ్ సైలన్సర్ను తొలగించి, జరిమానా వేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తొలగించిన సైలెన్సర్ల స్థానంలో ఆ సంస్థ ఇచ్చిన పొగగొట్టాలని అమర్చాలని సూచిస్తున్నామని పెర్కొన్నారు. ఈ డ్రైవ్ల ఇంకా కొనసాగుతాయని నిబంధనలు అతిక్రమించి తరచూ ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, సాగర్ పాల్గొన్నారు.



# వేసవి దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా వుండాలి

### మండల ప్రాథమిక వైద్యాధికారి డా. వేముల స్రవంతి

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మే నెలలో మైమరిపించే విధంగా ఏప్రిల్ నెలలోనే ఎండలు దంచి కొడుతున్నాయని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోనకల్ పిహెచ్సి వైద్యాధికారి డా. వేముల స్రవంతి అన్నారు ఎండల తీవ్రత దృష్ట్యా మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ తగలకుండా సరిపడా ద్రవాలు తీసుకోవడం మంచిదని అన్నారు. దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు త్రాగాలని సూచించారు. ప్రయాణించేటప్పుడు తాగునీరు వెంట తీసుకువెళ్లాలని, ఓరల్ డిహైడ్రేషన్ సొల్యూషన్ (ఓ ఆర్ ఎస్) ఉపయోగించాలని కోరారు. నిమ్మరసం, మజ్జిగ, పళ్ళరాసాలు వంటి ఇంట్లో తయారుచేసిన పానీయాలను కొద్దిగా ఉప్పు కలిపి త్రాగాలని అన్నారు. కాటన్ దుస్తులను ధరించాలని కోరారు. సూర్యరశ్మి నేరుగా బహిర్గతమయ్యే సమయంలో గొడుగు, తలకు టోపీ, టవల్ మరియు ఇతర సాంప్రదాయ తలపాగాలను ఉపయోగించాలని సూచించారు. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని అన్నారు. చిన్న పిల్లలు, గర్భిణీలు ఆరు బయట పనిచేసే వ్యక్తులు, మానసిక వ్యాధి ఉన్న వ్యక్తులు, శారీరకంగా అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు, ముఖ్యంగా గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటు ఉన్నవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చల్లటి వాతావరణం నుండి వేడి వాతావరణానికి వచ్చే వ్యక్తులు వడ గాల్పుల సమయంలో బయట వారి శరీరాలు వేడికి అలవాటు పడటానికి ఒక వారం సమయం పడుతుందని అన్నారు. దీనికోసం పుష్కలంగా నీరు త్రాగాలని వీలైనంతవరకు చల్లటి ప్రాంతంలో ఉండేలా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి 3గంటల మధ్య ఎండలో బయటకురాకుండా ఉండాలని కోరారు. మధ్యాహ్నం బయట ఉన్నప్పుడు శారీరకష్టంతో కూడుకున్న కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అన్నారు.



అధిక శరీర ఉష్ణోగ్రత మరియు ఏదైనా అపస్మారంగా గందరగోళం లేదా చెమటలు పట్టకపోవడం ఎవరినైనా కనిపిస్తే వెంటనే 108 కు ఫోన్ చేసి సరైన సమయంలో వైద్య సహాయం పొందాలని ఆమె కోరారు.

# వద్దిరాజు ప్రమాణస్వీకారం

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

రాజ్యసభ సభ్యులుగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర ప్రమాణస్వీకారం చేశారు.పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం ఉదయం ఆయన చేత ఉప రాష్ట్రపతి,రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ ధనఖర్,పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి పీయూష్ గోయల్, రాజ్యసభ సభ్యులు పలువురు రవిచంద్రకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మా వంతు సహకారం అందిస్తాం : కలెక్టర్ గౌతమ్




మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ పార్లమెంట్, తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు సంభందించి డబ్బు, మద్యం, విలువైన వస్తువులు వంటివి అక్రమంగా రవాణా కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఓటు హక్కు వినియోగం, సరిహద్దు నియోజకవర్గాల్లో ఎప్పటికప్పుడు ఎన్నికల తాయిలాలు నిల్వ చేయడం వంటి వాటిపై నిరంతరం తనిఖీలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్ అధికారులు తమకు చక్కటి సహకారాలు అందించారని అదే విధంగా త్వరలో జరగనున్న ఎన్నికలకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఇరు రాష్ట్రాల అధికారులు తెలిపారు.

# పట్టపగలే దర్జాగా ఇసుక రవాణా

మొదటి పేజీ తరువాయి

ఇసుక నింపుకొని అనుకున్న ప్రాంతాలకు చేరవేస్తున్నాయి. పోలీసులు, అధికారుల కళ్లుగప్పేందుకు ఇసుక మాఫియా ప్రతి ట్రాక్టర్‌కు ఒక మోటార్‌బైక్‌ను ఏర్పాటు చేసుకుంది. ట్రాక్టర్ నదిలోకి వెళ్లినప్పటి నుంచి రోడ్డు మీదకు వచ్చే వరకూ బైక్ మీద ఇద్దరు వ్యక్తులు కాపలా కాస్తారు. ఇసుక ట్రాక్టర్ రోడ్డు మీదకు రాగానే వెళ్లాల్సిన రూట్‌లో బైకు ముందుగానే వెళుతుంది. మధ్యలో పోలీసులు, మైనింగ్, రెవెన్యూ అధికారులు కనిపిస్తే బైక్‌పై ఉన్న వ్యక్తులు ట్రాక్టర్ డ్రైవర్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తారు. వారు అప్రమత్తమై ట్రాక్టర్‌ను సురక్షిత ప్రాంతంలో నిలబెట్టుకుంటారు. అనుకూల పరిస్థితులు ఏర్పడిన తరువాత ట్రాక్టర్ బయటికి వచ్చి అనుకొన్న చోట అన్‌లోడ్ చేసి వెళ్తుంది.రాత్రి సమయాల్లో తోలిన ఇసుకను గ్రామంలో ఒక చోట్ల నిల్వ ఉంచుకొని తదితర ప్రాంతాలకు అమ్మకాలు చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మున్నేరుల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది.

# ఖమ్మం ఖిల్లాపై జండా ఎగురవేస్తాం

మొదటి పేజీ తరువాయి

గురువారం పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న కళ్యాణ మండపంలో సత్తుపల్లి నియోజకవర్గ బి.జే.పి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎం.పి అభ్యర్ధి తాండ్ర వినోద్ రావు హజరయ్యారు.ఈ సమావేశంలో బి.జే.పి పార్లమెంటరీ జిల్లా ఇంచార్జ్ శ్రీకాంత్,జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు,శ్యాం,పాలకొల్లు శ్రీను,నాగస్వామి, వీరంరాజు,పర్సా రాంబాబు,మట్టా ప్రసాద్,టి.డి.పి,జనసేన నాయకులు,ఐదు మండలాల బి.జే.పి నాయకులు హజరయ్యారు.

# వధువరులను ఆశీర్వదించిన ప్రముఖులు

### హాజరైన మాజీ ఎమ్మెల్యే,మంత్రి క్యాంపు ఇంచార్జ్..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



**సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 4):**
మండలం పరిధిలోని పేరుపల్లిలో గురువారం జరిగిన వివాహ వేడుకకు ప్రముఖులు హాజరైనారు. పేరుపల్లిలో కాంగ్రెస్ నాయకులు బానోత్ వీరభద్రం కుమార్తె శ్రీనందిత పంచాయతీ కార్యదర్శి కుమార్ వివాహ వేడుకలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఇంచార్జ్, తంబూరు దయాకర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బర్రా రాజశేఖర్‌లు హాజరై వధువరులను ఆశీర్వదించారు. నూతన వధువరులకు నూతన వస్త్రాలను అందజేశారు.

**బాధితునికి దయాకర్‌రెడ్డి పరామర్శ**

పేరుపల్లిలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బండారు నాగేశ్వరరావును మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఇంచార్జ్ దయాకర్‌రెడ్డి పరామర్శించారు. నాగేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని అన్ని రకాల సాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ బానోత్ దేవ్లానాయక్, ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరినందరాజ్, కాంగ్రెస్ నాయుకలు ఇమ్మడి తిరుపతిరావు,బానోత్ రామ్మూర్తి, మల్లెల నాగేశ్వరరావు,గుగులోత్ శ్రీను, అజ్మీర నరేష్,గణపారపు లక్ష్మివారాయణ, ధోని, హేమ్లా, పాల్గొన్నారు.

# సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా అధికారి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ నిజిల్లా రవాణా శాఖ అధికారి అఫ్రిన్ సిద్ధికి సందర్శించారు. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలోని సరిహద్దు రవాణా శాఖ చెక్పోస్ట్ గురువారం జిల్లా రవాణా శాఖ అధికారి అఫ్రిన్ సిద్ధికి తనిఖీ చేసి రాష్ట్ర సరిహద్దు లోని వాహనాల తనిఖీ తీరు ఆన్లైన్ ప్రెమెంట్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ విజయ లక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి ఘన సన్మానం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నేరెళ్ల శ్రీనివాస్ ను పలువురు గౌడ సంఘం నాయకులు ఖమ్మం కోర్టు చాంబర్ లో ఘనంగా సన్మానించారు. గురువారం గౌడ సంఘం నాయకులు మద్దెల రమేష్ గౌడ్ గోప రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మం జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జర్నలిస్ట్ లింగాల రామ్మూర్తి గౌడ్ మద్దెల మహేష్ గౌడ్ శాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గుండాల వీరేష్ గౌడ్ గోకర శ్రీనివాస్ గౌడ్ జలగం అంజి గౌడ్ లింగాల మరికంటి వెంకట్ గౌడ్ ఈ శ్రీనివాస్ గౌడ్ లాయర్లు తదితరులు పాల్గొన్నారు

# పాము కాటుకు గురైన రైతు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని పాము కాటు కు రైతు గురైన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇల ఉన్నాయి. మండలం లోని ఆరెగూడెం గ్రామానికి చెందిన రైతు పూజల సీతారాములు గురువారం తన పొలం వద్ద కు వెళ్లారు. వరి పొలంలో పాము రైతును కాటేసింది. వెంటేనే స్థానికులు గమనించి నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్. రాజశేఖర్ మాట్లాడుతూ... రైతులు పొలాల వద్దకు వెళ్లినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు.



# ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్డిఏ అధికారి.. శ్రీదేవి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 4) మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను సందర్శించిన డిఆర్డిఓ ఏపీ డి.శ్రీదేవి. పోలంపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పనుల కింద నిర్వహిస్తున్న పనులను గురువారం ఏపీ డి శ్రీదేవి గారు సందర్శించి పలు సూచనలు సలహాలను అందజేసినారు ఎండాకాలం దృష్ట్యా ఉపాధి హామీ పనులు రోజుకి 300 చొప్పున చెల్లించడం జరుగుతుందని ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో టి ఏ జి వసంత్,ఎఫ్ ఏ కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ భద్రునాయక్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు



# వివాహ వేడుకలో వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 4) మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాణోత్ వీరభద్రం- పద్మ దంపతుల కూతురు వివాహానికి వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ హాజరయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బొర్రా రాజశేఖర్ దంపతులు పాల్గొని నూతన వధూవరులు నందిత-కుమార్ లను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,కో ఆప్షన్ ఎండి హనీఫ్, బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, నాయకులు అజ్మీర వీరన్న,మల్లెల నాగేశ్వరరావు,జూపల్లి రాము,బండారు కృష్ణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాధారం పాఠశాల వార్షికోత్సవం

### ఆకట్టుకున్నచిన్నారుల నాటికలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 4) మండలంలోని మాధారం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. 7వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ 6వ తరగతి విద్యార్థులు ఫేర్‌వెల్ డే జరిపారు. ఈసందర్భంగా చిన్నారులు వేసిన మూడు చేపల కథ, ఏ మిస్టేక్ నాటికలు ఆకట్టుకున్నారు. ఈసంద్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు ఆర్. మల్లేశ్వరరావు, అన్నవరపు దామోదర్‌రావు, జీ.వెంకటేశ్వర్‌రావు,బాలిన వెంకటరెడ్డి, డీ.నాగభూషణం,భవాని, హెచ్.భద్రు, ఎం. చైతన్యలక్ష్మి, గ్రామస్తులు నాగుల్‌మీర,సమ్మక,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# టిజిపిఎ మండల నూతన కమిటీ ఎన్నిక

### మండల అధ్యక్షులుగా కట్టకూరి ఉమారావు



**ముదిగొండ సూర్య మెజార్ న్యూస్:-**
తెలంగాణ గురుకుల పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఎ) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల నూతన కమిటిని ముదిగొండలో గురువారం ఎన్నుకున్నారు. టిజిపిఎ మండల నూతన అధ్యక్షులుగా కట్టకూరి ఉమారావు(ముదిగొండ),ప్రధాన కార్యదర్శిగా ఇరుకు ఉపేందర్ (ముదిగొండ),ఉపాధ్యక్షులుగా బంక అరుణ (వెంకటాపురం),చింతల నాగేశ్వరరావు (వెంకటాపురం),సహాయ కార్యదర్శులుగా కట్టకూరి ఉపేందర్ (ముదిగొండ) బంక రమ(వెంకటాపురం) ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా టిజిపిఎ మండల అధ్యక్షులు ఎన్నికైన కట్టకూరు ఉమారావు మాట్లాడుతూ నామీద ఎంతో నమ్మకంతో మండల అధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు టిజిపిఎ జిల్లా, రాష్ట్ర కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో టిజిపిఎను బలోపేతం చేస్తూ గ్రామ శాఖలను ఏర్పాటు చేస్తానని ఉమారావు పేర్కొన్నారు.

# నూతన వధూవరులకు సండ్ర ఆశీర్వాదం

**సత్తుపల్లి సూర్య టౌన్ న్యూస్**

పట్టణానికి చెందిన మందడపు సత్యనారాయణ, సృజిని దంపతుల కుమార్తె లావణ్య వివాహం ఆస్ట్రేలియా దేశస్థుడు మార్క్ మన్ సిల్లతో ఇటీవల జరగ్గా నూతన వధూవరులను మాజీ ఎం ఎల్ ఏ సండ్ర వెంకట వీరయ్య గురువారం వారి నివాసంలో ఆశీర్వదించారు. సండ్ర వెంట మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, డిసిసిబి డైరెక్టర్ చలగుల్ల కృష్ణయ్య, టౌన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, అమరవరపు కృష్ణారావు, వల్లభనేని పవన్,అద్దంకి అనిల్, వేణు, లింగారెడ్డి తదితరులున్నారు.



# జావలిన్ త్రో లో కాంస్య పథకం

## కేజీబీవీ విద్యార్థిని కృష్ణవేణి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పెనుబల్లి పదవ తరగతి విద్యార్థిని సౌత్ జోన్ నేషనల్ జావలిన్ త్రో క్రీడలో కాంస్య పథకాన్ని సాధించింది. కేజీబివి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బి. కృష్ణవేణి 2024 సంవత్సరం సౌత్ జోన్ నేషనల్ కాంస్య పతకం సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# కల్లూరు లో పోలింగ్ కేంద్రాలపరిశీలించిన కలెక్టర్, సీపీ

**కల్లూరు ఏప్రిల్04(సూర్య న్యూస్)**

జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి గురువారం కల్లూరు మండలంలో పర్యటించారు. మండల పరిధి హనుమాతండా, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, కల్లూరు లోని కళాలివాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన పనులను తనిఖీలు చేశారు. సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. పిఎస్ కల్లూరు కల్లాలివాడ పిఎస్ తనిఖీ చేశారు అనంతరం సుగర్ ఫ్యాక్టరీ దగ్గర ఏర్పాటు చేసిన అంత కల్లూరు చెక్పోస్ట్ తనిఖీ చేసి అధికారులకు తగిన సూచనలు సలహాలు అందించారు .అనంతరం షుగర్ ఫ్యాక్టరీ వద్ద గల చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తాసిల్దార్ ల్, ఎంపీడీఓ ఎస్సై షాకీర్, కల్లూరు ఈవో తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన సొసైటీ అధ్యక్షులు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 4)మండల పరిధిలోని పేరేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,బాణోతు వీరభద్రం-పద్మ దంపతుల కుమార్తె నందిత -కుమార్ వివాహానికి కారేపల్లి సొసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు,కాంగ్రెస్ జిల్లా నాయకులు బానోతు రామ్మూర్తి నాయక్,కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు,హాజరై నూతన వధూవరులనులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో హేమ్ల నాయక్, రమేష్, సురేష్ ,రామ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిజెపి ఆధ్వర్యంలో జరిగే రైతు సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

## బిజెపి మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు



**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

నేడు ఖమ్మం కలెక్టరేట్ దగ్గర జరిగే రైతు సత్యాగ్రహ దీక్షకు వందలాదిగా బిజెపి కార్యకర్తలు తరలిరావలని మధిర అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు ఒక ప్రకటనలో కోరారు. గురువారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ పేరుతో అమలు కానీ హామీలుతో అధికారంలోకి వచ్చి నేటికీ వంద రోజులు దాటిన రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు పరచలేదని ఆయన విమర్శించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు కూలీలకు 15వేలు రైతు భరోసా కింద 25 వేల రూపాయలు ఇస్తామని ఇంతవరకు వాటిని అమలు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర కంటే 500 రూపాయలు అదనంగా బోనస్ ఇస్తామని రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చి నేటికి వాటిని అమలు చేయలేదన్నారు. రైతులను దగా చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వ పై బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా ఖమ్మం కొత్త కలెక్టరేట్ దగ్గర జరిగే ధర్నాలో బిజెపి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధికారప్రతినిధి, రామిసెట్టి నాగేశ్వరావు పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ జిల్లా యువమోర్చ కార్యదర్శి, కాసినా నాగభూషణం పట్టణ ప్రధాన కార్యదర్శులు బియ్యవరపు రామకృష్ణ, పగడాల నాగేంద్రబాబు పాల్గున్నారు,

# జన్మదినం సందర్భంగా మజ్జిగ ప్యాకెట్లు వితరణ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (4) :**

సత్తుపల్లి డిపో వారి ఆధ్వర్యంలో 60 రోజుల మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం మాగంటి ప్రభాకరరావు(ఫిజియో తెరపిస్టు) జన్మదినం సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో గురువారం కల్లూరు కొత్త బస్టాండ్ లో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు , మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ , షేక్ యాకూబ్ అలీ , బైర్ల కాంతారావు , ఉబ్బన బాబురావు ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యాసా శ్రీకాంత్, తోట సుబ్బారావు, బొల్లం ఉపేందర్ గౌడ్, బొడ్డు తిరుపతిరావు గౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రయాణికులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు డా.కోట రాంబాబు

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

మధిర పట్టణ మరియు మండల పరిధిలో గురువారం వివిధ శుభకార్యాలకు జిల్లా కాంగ్రెస్ నాయకులు కె.వి.ఆర్ హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ కోటా రాంబాబు హాజరయ్యారు మొదటగా మున్సిపాలిటీ పరిధిలో అంబారుపేట గ్రామంలో శనగపాటి రామిరెడ్డి కుమారుడు మహేష్ రెడ్డి, ఐశ్వర్య ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం కృష్ణాపురం గ్రామంలో పోచేపల్లి శంకర్రావు కుమారుడు గోపి, లహరి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాలలో కర్నాటి రామారావు, అక్కినపల్లి నాగేశ్వరరావు, చిలకా సత్యం, కర్నాటి శ్రీను, కత్తి పుల్లారావు, పోచేపల్లి సురేష్, చిలకా వెంకటేశ్వర్లు, శైలజ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధువరులను ఆశీర్వదించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి



**కల్లూరు ఏప్రిల్04(సూర్య న్యూస్)**

కల్లూరు మండల పరిధి రాళ్లబంజర్ గ్రామంలో వివాహా రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తమ్ముడు ప్రసాద్ రెడ్డి .

ఈ కార్యక్రమంలో యాస వెంకటేశ్వరరావు ,కాటేపల్లి కిరణ్ కుమార్, ఎస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉబ్బెన శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మోహన్ నాయక్, ప్రసాద్,ప్రహల్లద్, ఏసు రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సి ఓ ఈ లో సీటు సాధించిన బాలాజీ హై స్కూల్ విద్యార్థి

**కల్లూరు ఏప్రిల్04(సూర్య న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సి ఓ ఈ పరీక్షలలో తన ప్రతిభను చూపిన కల్లూరు బాలాజీ హై స్కూల్ విద్యార్థి పెరుమాళ్ళపల్లి. అఖిలేష్ చరణ్ ఎంపీసీ విభాగంలో సీటు సాధించినట్లు కరస్పాండెంట్ వలసాల బాలాజీ తెలిపారు. రాష్ట్రంలోని విద్యకు అత్యంత ప్రసిద్ధి చెందిన గౌలిదొడ్డి కళాశాల నందు సీటు సాధించడం పట్ల కరస్పాండెంట్ వలసాల బాలాజీ, హెచ్ఎం కొదమసింహం. నరేంద్ర,విద్యార్థి తల్లిదండ్రులు, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ, అభినందించారు.



# వృద్ధాశ్రమానికి ఫ్యాన్లు వితరణ

**వైరాసూర్యరూరల్:**

వృద్ధాశ్రమాలకు సరి అయిన వసతులు కల్పించినట్లయితే వృద్ధాశ్రమంలోని వృద్ధులు సంతోషంగా ప్రశాంతంగా ఉంటారని వారి అవసరాలు తీర్చే విధంగా ప్రతి ఒక్కరు తమకు చేతనైన సహాయం అందించాలని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. వైరా మండలంలోని గొల్లపూడి వృద్ధాశ్రమం నందు నూతనంగా నిర్మించిన షెడ్డు నందు ఎండాకాలంలో ఎండ తీవ్రతను తట్టుకునే విధంగా వారి అవసరాన్ని తీర్చే విధంగా కొణతాలపల్లి వెంకట సుజిత్ మౌనిక పెళ్లి రోజున పురస్కరించుకొని రెండు ఫ్యాన్లను ఆశ్రమ నిర్వాహకులకు అందజేస్తూ ఆయన మాట్లాడినారు. గతంలో కూడా ఆశ్రమానికి ఇన్వర్టర్, డైనింగ్ టేబుల్స్, చైర్స్ వివిధ రకాలైన మౌలిక వసతులు కల్పించినట్లు ఆయన తెలియజేసినారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ఆశ్రమానికి సరైన వసతులు కల్పించడం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న లయన్స్ క్లబ్ వైరా వారిని అభినందించినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు.




చింతోజు నాగేశ్వరరావు, తాడికొండ రాము , ఆశ్రమ నిర్వాహకులు విజయ, నరసింహారావు ప్రసాదు తదితరులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం పండ్లు పంపిణీ చేసినారు.

# పంచాయతీ పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీఓ,ఎంపీఓ





**–రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు..**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )– మండల కేంద్రంలోని దమ్మపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పంచాయతీ అభివృద్ధి పనులను మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి రామారావు లు గురువారం పరిశీలించారు. మండల కేంద్రంలో గత మూడు రోజులుగా గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ డ్రైనేజీ పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు ఈ క్రమంలోనే ఎన్నో సంవత్సరాలుగా సమస్యగా ఉన్న పంచాయతీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి వర్షాకాలంలో వర్షపు నీరు భారీగా చేరి షాది ఖానా ముందు ప్రధాన రహదారిపై నీరు నిల్వ ఉండి రోడ్డుపై వెళ్తున్న వాహనదారులకు ఇబ్బందికరంగా ఉండేది. రోడ్డుపై వర్షపు నీరు చేరడంతో వాహనదారులు పలు ఇబ్బందులను ఎదుర్కొనేవారు. ఈ దిశలోనే షాదీఖానా పరిసర ప్రాంత%శీ%లో ఉన్న గాయత్రి నగర్ భారీ వర్షాల కారణంగా పలు మార్లు నీట మునిగిన విషయం తెలిసిందే. కాగా వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా అర్బన్ కాలనీకి ఆనుకొని ఉన్న రామాంజనేయ కుంటలోనికి వర్షపు నీరు వెళ్లేలా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. వర్షాకాలంలో మోడల్ కాలనీ నుండి దిగువకు వచ్చే చేరే వర్షపు నీరును ఎక్కడ నిల్వ ఉండకుండా నేరుగా రామాంజనేయ కుంటలోనికి నీరు వెళ్లేలా చర్యలు చేపట్టారు. అంతేకాకుండా పట్టణంలో ప్రధాన సెంటర్లో ఉన్న డ్రైనేజీలను జెసిబి లతో శుభ్రం చేయించారు.

## ఓటు హక్కు వినియోగంపై వృద్ధులు, వికలాంగులకు అవగాహన..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని పలు గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో వృద్ధులు, వికలాంగులకు ఓటు హక్కు వినియోగం పై ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి అవగాహన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 80 సంవత్సరాలు దాటిన వృద్ధులు, నడవలేని వికలాంగులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి ఇంటి వద్దనే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని సూచించారు. ఓటు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఓటు హక్కు వినియోగించుకునేటప్పుడు రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని సూచించారు. 100 శాతం పోలింగ్ నమోదయ్యేలా కార్యచరణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )– మండలపరిధిలోని 9వ మైలు తండ గ్రామానికి చెందిన తేజావత్ నామ జయసుధ ల కుమార్తె నైనిక, దాసుతండ గ్రామపంచాయతీలోని లచ్చ తండ కు చెందిన బానోత్ కృష్ణ కౌసల్య కుమారుడు పవన్ ల వివాహానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రజా ఏ ముస్తఫా ముస్లిం వెల్ ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫాలా పంపిణి



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచకు చెందిన రజా ఏ ముస్తఫా ముస్లిం వెల్ ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణం లోని నిరు పేద ముస్లింలకు గురువారం రంజాన్ తోఫాలాను పంపిణి చేశారు. జామే మసీద్ కాంప్లెక్స్ లో గల రజా ఏ ముస్తఫా ముస్లిం వెల్ ఫేర్ సొసైటీ కార్యాలయంలో ఈ పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న షాదిఖానా చైర్మన్, జామే మసీద్ అధ్యక్షులు ఫయాజ్ ఉల్ హస్సన్ మాట్లాడుతూ పట్టణం లోని నిరు పేద ముస్లింలకు రంజాన్ తోఫాలాను పంపిణి చేయటం హర్షనీయమన్నారు. ధనిక, పేద అనే తారతమ్యభేదం లేకుండా రంజాన్ పండుగను అందరు ముస్లింలు సమానంగా చేసుకోవాలనే ఉద్దేశ్యం తోనే ఈ రంజాన్ తోఫాలను పంపిణి చేసిన రజా ఏ ముస్తఫా ముస్లిం వెల్ ఫేర్ సొసైటీని అయన అభినందించారు. అల్లాహ్ మనకు ఆదికారికంగా ఇచ్చిన ధనాన్ని అయన చూపిన మార్గంలో ఖర్చు పెట్టాలన్నారు. సమాజం లోని ఆర్థిక అసమానతలను తొలగించ డానికి ఇస్లాం చూపిన మార్గం జాకాత్ అన్నారు. అనంతరం రజా ఏ ముస్తఫా ముస్లిం వెల్ ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు ఎస్ కె మీరా సాహెబ్ మాట్లాడుతూ 2012 లో తమ సంస్థ ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు అంటే సుమారు 13 సంవత్సరాలు గా ప్రతి రంజాన్ నెలలో పట్టణం లో ఉన్న పేద ముస్లిం లను గుర్తించి వారికీ అవసర మైన వస్తువులను అందచేయటం జరుగుతుందన్నారు. సుమారు లక్షా యాభై వేల రూపాయలు విలువ చేసే పండుగకు సంబందించిన వస్తువులు అందించటం ఆనవాయితి గా వస్తుందన్నారు. తమ సంస్థ ద్వారా అందించే రంజాన్ తోఫా లో బియ్యం, పంచదార, బట్టలు, సేమియాలు, పాలు, డ్రై ఫ్రూట్స్ ఉంటాయాన్నారు. ఈ పంపిణి కార్యక్రమంలో సొసైటీ భాద్యులు ఖాసీం అలీ, ఎండి కలీం, ఎండి అన్వర్, ఎండి మొయిన్, ఎండి సాదిక్ ఉల్ హాసన్, ఎండి యూసఫ్ లు పాల్గొన్నారు.



## తేజస్వి చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )– ఇటీవల అనారోగ్యంతో గండుగలపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మెచ్చు వెంకటేశ్వర్లు కుమార్తె తేజస్వి మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా గురువారం అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మెచ్చు వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి మృతి చెందిన చిన్నారి తేజస్వి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. తేజస్వి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో పాటు ఎంపీపీ సోయం ప్రసాద్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు దొడ్డా ప్రసాద్,ఎర్రా వసంతరావు, మాజీ సర్పంచ్ కొరసా సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జే.ఏ.సి. భద్రాద్రి జిల్లా అధ్యక్షులుగా గద్దల రమేష్

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం,దంతెలబోర, యస్.సి.కాలనీకి చెందిన గద్దల రమేష్ కు గురువారం హైదరాబాద్ లో మాదిగ జే.ఏ.సి. వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా పిడమర్తి రవి చేతుల మీదుగా మాదిగ జే.ఏ.సి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రం అందజేసారు. మాదిగ జే.ఏ.సి.సంఘ బలోపేతానికి కృషి చేయాలని,క్రమశిక్షణతో జిల్లాలోని అన్ని కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్బంగా గద్దల రమేష్ మాట్లాడుతూ మాదిగల పక్షాన ప్రశ్నించే ప్రజా గొంతుకనై మాదిగ జాతి కోసం పోరాడుతానని అన్నారు.తన మీద నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన పిడమర్తి రవి కి, రాష్ట్ర బాధ్యులు రాష్ట్ర కన్వీనర్ వినాయకరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగద్దల నాగేశ్వరావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దేల తిరుమలరావు,రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేసారు.



## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కో కన్వీనర్ గా అచ్చ నవీన్

**–ఘనంగా సత్కరించిన మండల అధ్యక్షులు గోడిశాల**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) –పినపాక మండలం గోపాల్ రావ్ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనేత అచ్చ నవీన్, కాంగ్రెస్ పార్టీకి చేసిన విస్తృత సేవలు గుర్తించి సమూచిత స్థానం కల్పించింది. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో కన్వీనర్ గా నియమించి అరుదైన గౌరవం కల్పించింది. ఈ మేరకు జాతీయ కాంగ్రెస్ యువజన సోషల్ మీడియా అధ్యక్షులు మను జైన్ ఉత్తర్వులు జారీ చేసారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసే ప్రతి కార్యకర్తకు సమచిత స్థానం దక్కుతుందని, తనకు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని జీవితాంతం కాంగ్రెస్ పార్టీకి తన సేవలందిస్తానని నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు గొడిశాల రామనాధం ఆధ్వర్యంలో నవీన్ ను శాలువాతో సత్కరించి, పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యా కాషాయికరణను వ్యతిరేకిద్దాం..

- శాస్త్రీయ విద్య విధానం కై ఉద్యమించాలి
- నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి
- కొత్తగూడెం జిల్లా కేంద్రంగా జేఎన్టీయు యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రామకృష్ణ




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో బిజెపి అనుబంధ ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు పై ఆనాటి స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక శేషగిరి భవన్ లో ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు జర్పుల ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలని చూస్తుందని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసే అందుకే విదేశీ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇచ్చిందని స్వదేశంలో కూడా ఆదాని అంబానీ టాటా లాంటి కార్పొరేట్ సంస్థలకు విశ్వవిద్యాలయాలు పెట్టుకునేందుకు వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ విధానాలు ప్రభుత్వ విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని విమర్శించారు. విద్యను కాషాయీకరణ వైపు తీసుకువెళుతూ శాస్త్రీయమైన ఆలోచనలను. శాస్త్రీయ విద్యను దూరం చేసే అందుకే మత భావాల గల పాఠ్యాంశాలను జాతీయ నూతన విద్యా విధానం పేరుతోను తీసుకొస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక సంస్కరణను విధానాలకు వ్యతిరేకంగా చైతన్యం గల ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకత్వంలో విద్యార్థులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. యూనివర్శిటిలను మూడు, నాలుగు రకాలుగా విభజన చేసి విద్యను మరింత కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షియలైజ్, కాషాయికరణ చేస్తుందన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని వారి విమర్శించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని,ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన విద్యావిధానం ,విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం,ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలన్నారు. కేఎస్ఎమ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి జెఎన్టియు యూనివర్సిటీగా ఏర్పాటు ఏర్పాటు చేయాలన్నారు టెక్నికల్ కోర్సులు పెంచి జిల్లా పరిధిలోని విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని కోరారు కాకతీయ యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న కేఎస్ఎమ్ కళాశాలను జేఎన్టియు యూనివర్సిటీగా ఏర్పాటు చేయడం వలన ఈ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన విద్యార్థులకు మరింత విద్య అవకాశాలు ఉంటాయన్నారు. జేఎన్టీయూ కళాశాలకు ఏర్పాటుకు కావాల్సిన వసతులు అన్నీ కూడా ఉన్నాయన్నారు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జెఎన్టియు యూనివర్సిటీ ఏర్పాటుకు దృష్టి సారించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కే పహీం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్, ఆఫీస్ బేరర్స్ అజిత్, వంశీ, షాహిద్, పవన్ సాయి, జిల్లా నాయకులు రణధీర్, రాజు, శిరీష, సింధు, అను, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

– ఎంపీడీవో బి అశోక్, సిడిపిఓ నిర్మల జ్యోతి




చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) – త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దివ్యాంగులు అందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బి అశోక్, సిడిపిఓ నిర్మల జ్యోతి సూచించారు. గురువారం చంద్రుగొండ మండల కేంద్రంలో మాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ తో పాటు ఐసిడిఎస్ ప్రాజెక్టు, సిడిపిఓ నిర్మలా జ్యోతి పాల్గొని ప్రజలకు, దివ్యాంగులకు, ఓటు యొక్క విలువ, గురించి తెలియజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దివ్యాంగులందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 100 శాతం అంగవైకల్యం ఉన్నవాళ్ళను, అనారోగ్యంతో బాధపడుతూ మంచానికి పరిమితమైన వాళ్ళని, వయోవృద్ధులు నడవలేని వారిని, గుర్తించి అలాంటి వారి ఇంటి వద్దనే ఓటు వేసే కార్యక్రమం కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. ఓటు భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని. ఆ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెక్టోరియల్ అధికారి సాయి కృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సుజాత , రాణి, గ్రామపంచాయతీ కార్యదర్శి కె ఉపేందర్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామ గాయత్రి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

–ఆలయంపై సూర్య రథములో గల శ్రీగాయత్రీ దేవి అదీష్టాపన

భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)– భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్ రాజుపేట నందు గల శ్రీరామ గాయత్రి ఆలయాన్ని గురువారం భద్రాచలం శాసన సభ్యులు డా. తెల్లం వెంకట్రావు గురువారం సందర్శించారు. ఇటీవల ఆలయంపై సూర్య రథములో గల శ్రీగాయత్రీ దేవి అధీష్టించారు. అలాగే శిల్పకళ, యాగశాల, అన్నదాన వసతి హాలు నిర్మాణం తదితర పనులు చేపట్టేందుకు సంకల్పించారు. కాగా గురువారం సూర్యరథములో గల శ్రీగాయత్రీ దేవి అధీష్టించిన సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన పూజాది కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీగాయత్రోపాసకులు, ఆలయ అధ్యక్షులు ఎమ్. రామ బ్రహ్మాచారి ఎమ్మెల్యే తెల్లంను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో ఉండాలని ఆకాక్షించారు. అనంతరం ఆలయ అధ్యక్షులు రామ బ్రహ్మాచారి మాట్లాడుతూ ఆలయంలో చేపట్టనున్న శిల్పకళ, యాగశాల, అన్నదాన వసతి హాలు నిర్మాణం తదితర పనులకు భక్తులు విరాళాలు అందించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. పలువురు భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు పూనెం వీరభద్రం, సెక్రటరీ కడియం శ్రీను, జాయింట్ సెక్రటరీ గోవర్ధన వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ మామిడి వీరభద్రంతో పాటు ప్రముఖ పురోహితులు కాకరాల శర్మ తదితరులు పాల్గొన్నారు. విరాళాలు అందించే భక్తులు ఆలయ అధ్యక్షులు ఎమ్. రామ బ్రహ్మాచారి సెల్: 9866793195 ద్వారా అందజేసి, రశీదు పొందాలని వారు కోరారు.



## బ్రిలియంట్ విద్యార్థిని అభినందించిన ఏఎస్పి




బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–ఇటీవల ప్రకటించిన సైనిక్, నవోదయ ఫలితాలలో సీటు సాధించిన సారపాక బ్రిలియంట్ విద్యాలయం విద్యార్థి కె.నేత్ర నిఖిల్ ను భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పారితోష్ గురువారం ప్రత్యేకంగా అభినందించారు. ఆయన కార్యాలయంలో విద్యార్థి నేత్రనిఖిల్ కు మితాయిలు తినిపించి చదువులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్య అందిస్తూ జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తూ ఉజ్వల భవిష్యత్ ఉన్నతికి కృషిచేస్తున్న బ్రిలియంట్ విద్యాసంస్థ అధినేత బీఎన్ఆర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి నవీన్ కుమార్ రేయ్ పల్లవిలు పాల్గొన్నారు.


## స్పెషల్ఆఫీసర్ కు స్వాగతం పలికిన భద్రాచలం ఆర్డీవో

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – జిల్లాలో మంచినీటి సమస్య ఉన్న గ్రామాలను పర్యవేక్షించేందుకు నియమించిన స్పెషలాఫీసర్ సురేంద్రమోహన్ ను సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ లో భద్రాచలం ఆర్డీవో దామోదరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూలకుండీని ఇచ్చి స్వాగతం పలికారు.



## శ్రీ పంచ పాండవులు జాతర వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని దుగినేపల్లి శివారు (రెడ్డిగూడెం) గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ, పంచ పాండవుల దేవాలయంలలో పినపాక నియోజవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రత్యేక పూజలు చేసారు.శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయంలో 101 కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీ పంచ పాండవుల జాతర మహోత్సవ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నిండు జాతర మహోత్సవానికి అంకురార్పణ జరిపారు. ఎంతో మహిమాన్వితమైన శ్రీ సమ్మక్క సారలమ్మ, శ్రీ పంచ పాండవుల దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రజలు పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థిచినట్టు తెలియజేశారు.అనాదిగా వస్తున్న సాంప్రదాయాలకు, ఆత్మీయ అనుబంధాలకు ఈ జాతర మహోత్సవాలు ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, దుగినేపల్లి రెడ్డిగూడెం గ్రామస్తులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యలపై గుత్తికోయ గ్రామాల్లో కలెక్టర్ పర్యటన





**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – చుంచుపల్లి మండలంలోని పెనగడప గ్రామపంచాయతీ పరిధిలో గల జగ్గారం, మర్రిగూడెం, పాలవాగు, గడ్డి గుప్ప గ్గుత్తి కోయ గ్రామాలలో తాగునిటీ సమస్యలను తెలుసుకునేదుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జగ్గారం గుత్తికోయ గ్రామం నందు స్థానిక జగ్గారం పాలవాగు, మర్రిగూడెం, గడ్డి కుప్ప గ్రామాల ప్రజలను త్రాగు సమస్య త్రాగునీరు ఏ విధంగా సేవిస్తున్నారు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత వారికి అందుతున్నా ఆధార్ కార్డులు, ఓటర్‌కార్డులు, రేషన్ కార్డులు, వారి యొక్క పిల్లల విద్య, వైద్యం మరియు గర్భిణీ స్త్రీల ప్రసవం అందుతున్న సౌకర్యాలను గురించి ప్రజలను అడగగా, తమ పిల్లలు స్థానిక పెనగడప ప్రిన్సెస్ స్కూల్ నందు చదువుతున్నారని తెలిపారు. వైద్యం కోసం పెనగడపలోని పీహెచ్సీకి వెళ్తామని, గర్భిణీలు కాన్పు కోసం రామవరంలోని మాతా శిశు కేంద్రం హాస్పటల్‌కు వెళ్తామని తెలియజేశారు. ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తమ యొక్క ఆరోగ్య సమస్యలను కలెక్టర్‌కు తెలియజేశారు. మీకు పెన్షన్ అందుతున్నాయా అని అడగగా కొంతమంది వస్తున్నవని మరి కొంతమంది రావట్లేదని తెలుపగా ఆమె అర్హులైన అందరూ ఎన్నికల అనంతరం దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. మహిళలని డ్వాక్రా



గ్రూపులు పొదుపు సంఘాలలో సభ్యులుగా ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనుల కొరకు అందరికీ జాబ్ కార్డ్స్ ఉన్నాయా అని అడగగా అందరూ జాబ్ కార్డ్స్ ఉన్నాయని, ఉపాధి హామీ పథకం కూడా వెళు న్నామని తెలిపారు. గిరిజనులు మాకు పోడు చేసుకోవటానికి ఉన్నటువంటి భూముల్లో వరి, పత్తి సాగు చేస్తున్నామని చలమల ద్వారా త్రాగునీటి సేవిస్తున్నామని మాకు బోర్లు ఏర్పాటు చేసిన యెడల త్రాగునీటికి ఇబ్బంది ఉండదని కలెక్టర్‌కు విన్నవించారు. త్రాగునీటి సమస్యల పరిష్కారణకై అవసరమే చర్యలు అన్నిటిని తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాచందన డిఆర్డిఓ, ఈఈ మిషన్ భగీరథ తిరుమలేష్, డిఈఈ మిషన్ భగీరథ శివయ్య, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ పి.వసంత, తహసిల్దార్ పానం కృష్ణ, ఎంపీడీవో వీడివి అశోక్ కుమార్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, డిఆర్డిఏ పెన్షన్ విభాగం డిపిఎం, ఏపిఓ రఘుపతి, పంచాయతీ కార్యదర్శి డి.హనుమంతు, ఈజీఎస్ ఈసీ, టిఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు ఆశాలు, ఫారెస్ట్ విభాగం అధికారులు, ఐకెపి సీసీలు సిబ్బంది, అన్ని రకముల విభాగాలకు సంబంధించిన అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది నాలుగు గ్రామాల గ్రామస్తులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు దమ్మపేటలో విద్యుత్‌కు అంతరాయం

**– గండుగులపల్లి ఏఈ జల్లిపల్లి మహేష్**



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – శుక్రవారం మండలపరిధిలోని లింగాలపల్లి 33 కెవి లైను, 33 కెవి దమ్మపేట మరమ్మత్తులు చేపట్టనున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని గండుగులపల్లి ట్రాన్స్–కొ ఏఈ జల్లిపల్లి మహేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమత్తుల పనులు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించనుండటంతో నాయుడుపేట, లింగాలపల్లి, అంకంపాలెం సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన తన ప్రకటనలో కోరారు

# మరోసారిబలరాం నాయక్ ను ఎంపీగా గెలిపిద్దాం



భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)– త్వరలో జరగనున్న మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గా పోటీలో నిలిచిన పోరిక.బలరాం నాయక్ విజయాన్ని కోరుతూగురువారం భద్రాచలం పట్టణంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గ్రంథాలయ మాజీ చైర్మన్ బోగాల. శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో ఇంటింటికీబొట్టు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మహిళకు బొట్టుపెట్టి బలరాం నాయక్‌ను గెలిపించాలని కోరారు.గతంలోకేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు బలరాం నాయక్ భద్రాచలంనియోజకవర్గంలోచేసిన అభివృద్ధి గురించి ఓటర్లకుతెలిపారు.మళ్ళీ ఆయనకు ఓటు వేసి గెలిపిస్తే భద్రాచలంనియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకుతీసుకు వెళ్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్నాయకులు అన్నెం.రామి రెడ్డి, సాబిర్ పాషా, వెంకటేశ్వరరెడ్డి,రాజేశ్వరి,రాణి,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.ద

# పినపాక మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

**– పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం పినపాక మండలంలో పర్యటించి పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత దుగినేపల్లి శివారు రెడ్డి గూడెం గ్రామంలో శ్రీ పంచపాండవుల జాతరలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో యారవ పెద్దరంగారెడ్డి–వెంకటరమణ దంపతుల కుమారుడు మదన్ మోహన్ రెడ్డి, లక్ష్మి (భాగ్యలక్ష్మి) ల వివాహవేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్లోని జివిఆర్ ఫంక్షన్ హాలులో మేడ వెంకటేశ్వరరావు, రామసీత దంపతుల కుమార్తె శ్రావణి, సాయి భరత్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, వైస్ ఎంపిపి కింది సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, బుల్లి రెడ్డి, నవ్వాతి శ్రీను, ఆరె శంకర్, లెనిన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– శ్రీనివాస్ గిరి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ప్రజలంతా కులమతాలకతీతంగా మత సామ్రస్యాన్ని కాపాడుతూ ఇటువంటి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరమని అన్నారు ఉత్సవ కమిటీ సభ్యులకు పట్టణ ప్రజలందరికీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే . సాబీర్ పాషా, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసు మిల్లి సాయిబాబు, సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ జిల్లా సమితినాయకులు దుగ్గిరాల సుధాకర్. వీసంశెట్టి పద్మజ అన్నారపు వెంకటేశ్వర్లు. శనగారపు శ్రీనివాసరావు చెరుకూరి శేఖర్ బాబు. ఎస్ కే లాల్ పాషా,వనపర్ల జకరయ్య రామకృష్ణ. ఈ కళ్యాణ మహోత్సవంలో తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు, వయోవృద్ధులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**









కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – దివ్యాంగులు వయోవృద్ధులు ఓటుహక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. గురువారం ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్, సెక్స్ వర్కర్లకు ఓటు అవగాహన ర్యాలీని కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి జండా ఊపి ప్రారంభించారు. ఓటు మనకు భారం కాదు బాధ్యత అనే నినాదంతో ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో వృద్ధులు, దివ్యాంగులు, అంగన్వాడీ టీచర్లు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు, 80 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే వీలు కల్పించిందని చెప్పారు. అందుకు అర్హత ఉన్న వారంతా '12 డి' ఫారం నింపాలని తెలిపారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు, బిఎల్వోలు సహకరిస్తారని తెలిపారు. జిల్లా లో ఉన్న ఓటర్లు తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని తద్వారా మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వయోవృద్ధులు, వికలాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి అసౌకర్యం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన మహిళా సంక్షేమ అధికారి వేల్పుల విజేతను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ విద్యాచందన, వేల్పుల విజేత, టీవీపీఎస్, జి.సతీష్, ఎం.ప్రవీణ్, ఖాదర్‌భాబా, నగేష్, చాంద్‌పాషా, రాజయ్య, కాసిం, ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో శిశు మరణాలు అరికట్టాలి

**–జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లాలో శిశు మరణాలు అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధ్యక్షతన శిశు మరణాల సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగిన 0–5 సంవత్సరముల లోపు శిశు మరణాల వివరాలు అడిగి తెలుసుకుని వాటి నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిశు మరణాల నివారణకు వైద్య అధికారులు, గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు ప్రజలకు అవగాహన కల్పించాలని, చిన్నపిల్లలకు ఏదైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని ఆదేశించారు. జిల్లాలోని ఆసుపత్రులలో అన్ని రకాల ఎమర్జెన్సీ మందులు అందుబాటులో ఉంచాలని, చిన్నారుల మరణాలు జరగకుండా వైద్యం అందించాలని వైద్య విధాన పరిషత్, ఎంసిహెచ్ రామవరం వైద్యాధికారులను ఆదేశించారు. తదుపరి శిశు మరణాల సమీక్ష సమావేశానికి జిల్లాలోని వైద్య అధికారులందరూ హాజరుకావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుకృత, డిఐఓ డాక్టర్ బాలాజీనాయక్, కొత్తగూడెం సర్వజన ఆసుపత్రి ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ నరసింహారావు, ఆర్ఎంఓలు డాక్టర్ వీరబాబు, డాక్టర్ పుష్పలత భద్రాచలం మరియు పాల్వంచ ఆసుపత్రుల, సూపర్డెంట్లు పిహెచ్సి వైద్యాధికారులు పాల్గొన్నారు.



# గోవింద నామస్మరణతో హెూరెత్తిన శ్రీనివాసగిరి

**గోవింద నామస్మరణతో హెూరెత్తిన శ్రీనివాసగిరి - భారీగా తరలివచ్చిన భక్తులతో గుట్ట కిటకిట**
**- శ్రీనివాసగిరిపై ఘనంగా శ్రీనివాసుని కళ్యాణం**







పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ తిరుమల పాల్వంచ శ్రీనివాస కాలనీలో గల శ్రీనివాసగిరి గుట్టపై వెంకటేశ్వర స్వామి కళ్యాణం గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి భారీగా భక్తులు తరలిలాగా మెట్ల మార్గం కిటకిటలాడింది. 1500 పై చిలుకు మెట్ల పైనుంచి భక్తులు వయస్సుతో సంబంధం లేకుండా గుట్టపైకి చేరుకొని గోవింద నామాన్ని స్మరించి తరించారు. ప్రతి సంవత్సరం శ్రీనివాసగిరి పై నిర్వహించే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వా మి కళ్యాణానికి భారీగా భక్తులు తర లిరావడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలోనే భక్తుల తాకిడిని ముందుగానే గుర్తించిన వెంకటేశ్వర స్వామి భక్త సమాజ మండలి భారీ ఏర్పాట్లు చేశారు. గుట్టపైన రెండు వేల మంది భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు .శ్రీవారి పాదాల మండ పం వద్ద 25 వేలకు పైగా భక్తులు అ న్న ప్రసాద వితరణలో భాగస్వాము లయ్యారు. ఎండాకాలంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, పలు స్వచ్ఛంద సం స్థల ఆధ్వర్యంలో తాగునీటి పంపి ణీ ,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మెట్ల మార్గంలో డ్రమ్ములతో తాగునీటిని పంపిణీ చేశారు. వేలాదిమంది భక్తు లు గోవింద నామస్మరణ చేస్తుండగా శ్రీనివాసగిరి మారు మోగింది. గుట్ట పైన స్వయంభువుగా వెలసిన వెంక టేశ్వర స్వామిని భారీగా భక్తులు దర్శించుకున్నారు. వనపర్తికి చెందిన సౌమిత్రి రామాచార్యుల బృందం ఈ కళ్యాణతంతును నిర్వహించారు. వేదమంత్రోచ్చారణ నడుమ నిర్వహించిన కళ్యాణానికి తరలివచ్చిన భక్తులు గోవింద నామ స్మరణ చేశారు. పాల్వంచ తహసిల్దా ర్ వివేక్ కల్యాణానికి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. పాల్వంచ అయ్యప్పస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. తొలుత స్వామివారి ప్రధానాలయం నుంచి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగిస్తూ కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. పల్లకిసేవలో తహసీల్దార్ వివేక్, కెమిస్ట్ అసోసియేషన్ పాల్వంచ అధ్యక్షులు మేదరమట్ల శ్రీనివాసరావు, కనగాల శ్రీనివాసరావు, ఊకే భద్రయ్య, కిట్టు, మహిళా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్‌కుమార్‌శర్మ, ఆరుట్ల ఫణిరాజాచార్యులు ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణాచార్యులు, కార్యదర్శి ధర్మపురి రాము, ఊకే భద్రయ్య, పసుమర్తి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి నరసింహారావు, కనగాల నారాయణరావు, తాటికొండ శ్రీలత, కందుకూరి రామకృష్ణ, పిట్టా లక్ష్మీరెడ్డి, బండి వెంకటేశ్వర్లు, కంటాల వెంకటేశ్వరరావు, వేమూరి వెంకటేశ్వరరావు, మేదరమట్ల శ్రీనివాసరావు, సిలుమోజు రాజేసురేంద్రచారి, జిన్నే రమేష్, బండి రాంజీఅంబేద్కర్, గడ్డం వెంకటసుబ్బయ్య, వెంకటనారాయణ, కుదుమూరి సత్యం, కిలారు శివయ్య, రామకృష్ణ, సాంబశివరావు, పొందూరు నరసింహారావు, సేవాదళ్ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



